ఆత్మకూరు(ఎం) : కూరెళ్లలో ప్రచారం నిర్వహిస్తున్న డీఎల్‌డీఏ చైర్మన్ పిచ్చిరెడ్డి, నాయకులు

తుర్కపల్లి : మాదాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె హర్షితారెడ్డి

రాజాపేట: రేణికుంటలో కారు గుర్తు చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి

ఆత్మకూరు(ఎం)లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

రాజాపేట : కొత్తజాలలో పత్తి చేనులో కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ ధర్మేందర్‌సింగ్

ఆత్మకూరు(ఎం) : పోతిరెడ్డిపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న సర్పంచ్ మాధవి

తుర్కపల్లి : నాగాయపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మోదుగుకుంటలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల : మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రచారం పరిసమాప్తం

- మూగబోయిన మైక్‌లు.. డీజే సౌండ్లు
- జోరుగా ప్రజల్లోకి దూసుకెళ్లి ప్రచారం చేసిన బీఆర్ఎస్
- చివరి రోజు భారీ ర్యాలీలు
- వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్
- నేడు పోలింగ్ సామగ్రి పంపిణీ

యాదాద్రి భువనగిరి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మంగళవారం సాయంత్రం 5గంటలకు నియోజకవర్గాల్లో పార్టీల ప్రచారం పరి సమాప్తమైంది. బహిరంగ సభలు, సమావేశాలు, ప్రచార రథాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం, వాహనాలపై డిజిటల్ డిస్ప్లేలకు ఫుల్‌స్టాప్ పడింది. దాదాపు రెండు నెలలుగా మైక్‌లు, డీజేలతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ముఖ్యంగా బీఆర్ఎస్ కేడర్ జోరుగా ప్రచారం నిర్వహించింది. ఊరూరా తిరిగి, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించింది. పార్టీ అభ్యర్థులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ రెండు సార్లు జిల్లాలో పర్యటించారు. ప్రజా ఆశీర్వాద సభకు హాజరై తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లారు. మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సైతం రోడ్‌షోల్లో పాల్గొని బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ కానున్నాయి. మళ్లీ కౌంటింగ్ రోజు 3న కూడా ఇవే నిబంధనలు వర్తింపజేయనున్నారు. 30న పోలింగ్ సందర్భంగా నేడు ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీని చేయనున్నారు.

గోలి పింగళ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

బీఆర్ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 28 : పట్టణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది ముస్లిం యువకులు మంగళవారం గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీత, బీఆర్ఎస్ నాయకుడు ఎండీ మోయిన్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో శాలివాహన కుటుంబాలకు చెందిన 25 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గంగధారి జంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగధారి రాములు, కల్కూరి రాములు, గంగధారి శ్రీనివాసరావు, గంగధారి భిక్షమయ్య, లింగయ్య, పెద్ద శంకరయ్య, మల్లయ్య, చంద్రయ్య, గంగధారి ఆశయ్య, చెవ్వ వెంకటేశం, బూడిద పాపయ్య, గుండు శేఖర్, కల్కూరి శ్రీను, కల్కూరి మహేశ్, మల్లం నరేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- భువనగిరిలోని అరోరా కళాశాలలో ఓట్ల లెక్కింపు
- స్థానికేతరులు వెళ్లిపోవాలి
- కలెక్టర్ హనుమంతు కే జెండగే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 28 : ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ రాజేస్‌చంద్ర, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావుతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోకవర్గాలకు సంబంధించిన ఓటర్లకు పోల్ స్లిప్‌లను పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గాల్లో స్థానికేతరులు ఎవరూ ఉండకూడదని సూచించారు. ఓటర్లు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సందర్భంగా జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ చేపట్టామని, భారీ బందోబస్సు ఏర్పాటుల చేశామని చెప్పారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించి డిసెంబర్ 3న పట్టణ పరిధిలోని అరోరా ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు పక్రియకు ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు మొరాయిస్తే తక్షణమే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పనిచేసే వాహనాలకు జీపీఆర్ఎస్ అందుబాటులో ఉందన్నారు. డీసీపీ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ అక్రమ మద్యం, నగదు తరలింపులను నియంత్రించేందుకు జిల్లాలో 10 చెక్‌పోస్టుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గానికో ఏసీపీ స్థాయి అధికారులు పర్యవేక్షించనున్నారు. పోలింగ్‌బూతుల వద్ద 100మీటర్ల దూరాన్ని పాటించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు వీడియో చిత్రీకరణకు చర్యలు చేపట్టామన్నారు.

రాయగిరిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 28 : బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 3, 4 వార్డుల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి గడపకూ అందాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిస్వార్థ సేవకుడిగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ రైతులు అధైర్యపడొద్దని, ప్రతిపక్షాల మాయమాటలకు లొంగిపోవద్దన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ నాయిని అరుణాపూర్ణచందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేశ్, వళ్లపు విజయ్ పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ మద్దతు బీఆర్ఎస్‌కే..

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గణేశ్

భువనగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న టీ ఎమ్మార్పీఎస్ నాయకులు

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికే టీఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఉంటుందని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలకమ్మ గణేశ్ అన్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారం చేసి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగల అభివృద్ధి తోడ్పతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతల శంకర్, సుగుణ, కోట సుధాకర్, సిల్వేరు అశోక్, ఇటుకల బంగారి, చీమల కొండూరు స్వామి, జంగమ్మ, ఆండాలు, మనెమ్మ పాల్గొన్నారు.